బాధిత మహిళలకు భరోసా కరువు!

- ఆరంభంలో ఆర్భాటం... అమలులో అలసత్వం
- నిధుల కొరతతో కునారిల్లుతున్న ఒఎస్‌సిసిలు
- విద్యుత్‌, ఇంటర్నెట్‌ బిల్లులకూ కటకట

న్యూఢిల్లీ : హింసకు గురైన మహిళలకు బాసటగా నిలిచేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన వన్ స్టాప్ కేంద్రాలు (ఒఎస్‌సి)లు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోతున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేయాలని భావించిన ఒఎస్‌సిలలో 82 శాతమే కార్యరూపం దాల్చాయి. పనిచేస్తున్న కేంద్రాలు కూడా నిధుల కొరతతో కునారిల్లుతున్నాయి.

ఈ కేంద్రాలలో బాధితులకు తాత్కాలికంగా ఆశ్రయం కల్పించడంతోపాటు వారికి అవసరమైన కౌన్సిలింగ్, ఉచిత వైద్యం, న్యాయపరమైన సహాయం అందించాల్సి ఉంటుంది. ఈ కేంద్రాలు మహిళల జీవితాలలో సానుకూల మార్పులు తీసుకొస్తాయని ప్రధాని నరేంద్ర మోడీ అప్పట్లో గొప్పగా చెప్పారు. ఈ కేంద్రాలకు కావాల్సిన నిధులు మాత్రం అందజేయడం లేదు. సిబ్బందికి శిక్షణ కూడా అరకొరగానే ఇచ్చారు. ఒఎస్‌సిల సాయం కోరిన బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరించాల్సిన సిబ్బంది, వారిని మరింత అవమానించేలా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలలో ఒఎస్‌సిల ఏర్పాటులో తీవ్రమైన జాప్యం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో 26 కేంద్రాలు మంజూరు కాగా, 13 మాత్రమే ఏర్పడ్డాయి. నిధుల కొరతే దీనికి కారణం. కర్ణాటకలో 40 కేంద్రాలు ప్రారంభం కావాల్సి ఉండగా, 32 పనిచేస్తున్నాయి. నిధుల కొరత కారణంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో పలు సమస్యలు ఎదురవుతున్నాయి.

బాధితులను కాపాడేందుకు సిబ్బందికి అవసరమైన వాహనాలు కూడా సమకూర్చలేదు. బాధిత మహిళలు ఫోన్ చేస్తే వారి వద్దకు వెళ్లడానికి వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి వస్తోందని, దీనివల్ల జాప్యం జరుగుతోందని సిబ్బంది తెలిపారు. కొందరు సిబ్బంది అయితే ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకుంటున్నారు. వారికి ట్రావెల్ అలవెన్సును కూడా సరిగా ఇవ్వడం లేదు. 'లైంగిక నేరాల నుంచి బాలికలు, మహిళలకు రక్షణ కల్పించేందుకు బాధితులను ముందుగా ఆస్పత్రికి తీసుకుపోవాలి. ఆ తర్వాత శిశుమహిళా కమిటీ వద్దకు, న్యాయస్థానాలకు తీసుకెళ్లాలి. ప్రభుత్వమేమో మాకు డబ్బు ఇవ్వకుండా ఈ పనులన్నీ చేయాలని పురమాయిస్తోంది' అని సిబ్బంది వాపోయారు.

సొంత డబ్బులతో బిల్లుల చెల్లింపు

రాత్రి సమయంలో బాధితులకు సహాయపడడానికి పోలీసు వాహనాలు, 108 అంబులెన్సులను సిబ్బంది వాడుకోవాల్సి వస్తోంది. పగటివేళ ఆటోలు, బస్సులను ఆశ్రయిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం ప్రతి కేంద్రానికీ ఓ వాహనాన్ని సమకూర్చింది. ఒక్కో ఒఎస్‌సికి ఇస్తున్న నెలసరి కేటాయింపును 2022లో రూ.2.35 లక్షలకు పెంచారు. యుటిలైజేషన్ సర్టిఫికెట్ అందిన తర్వాత నిధుల పంపిణీ కోసం సింగిల్ నోడల్ అకౌంటు (ఎస్ఎన్ఏ) ఏర్పాటు చేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటి వరకూ నిధుల విడుదల జరగలేదు. ఎస్ఎన్ఎను ఏర్పాటు చేసిన 18 నెలల తర్వాత జీతాలు అందించారని, విద్యుత్ బిల్లులు సంవత్సరం నుండి పెండింగులో ఉన్నాయని, కనెక్షన్ తీసేయొద్దని విద్యుత్ శాఖను, ఇంటర్నెట్ సంస్థను కోరుతున్నామని కొందరు సిబ్బంది చెప్పారు. కొందరైతే తమ జేబులోంచి డబ్బులు తీసి బిల్లులు కడుతున్నారు.

ఒఎస్‌సి పథకానికి అవసరమైన నిధులన్నింటినీ నిర్భయ నిధి నుండే సమకూరుస్తున్నారు. 2015 నుంచి ఇప్పటి వరకూ ఒఎస్‌సిలకు రూ.866.74 కోట్లు కేటాయించారు. నిర్భయ నిధి నుంచి విడుదల చేసింది రూ.798.81 కోట్లు మాత్రమే. అందులో కూడా రూ.339 కోట్లనే వినియోగించారు. అసలే నిధుల కొరతతో ఒఎస్‌సిలు విలవిలలాడుతుంటే తొమ్మిది దేశాలలో కూడా వీటిని ఏర్పాటు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. నేటి వరకూ విదేశాలలో ఒక్క కేంద్రమూ ప్రారంభం కాలేదు.

సమస్యల వలయంలో సిబ్బంది

బాధితులను కాపాడేందుకు ఒఎస్‌సిలో పనిచేసే సిబ్బంది పోలీసు వాహనాలను వాడుకుంటున్నప్పటికీ అవి ఎల్లవేళలా అందుబాటులో ఉండవు. వాహనాలు ఇచ్చేందుకు పోలీసులు నిరాకరిస్తే ప్రయివేటు వాహనాలే దిక్కవుతున్నాయి. బాధితులకు బాసటగా నిలవాల్సిన రాజకీయ నాయకులు కొన్ని సందర్భాలలో సిబ్బందిని బెదిరిస్తున్నారు. బాధితుల బంధువుల నుండి కూడా అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. అవసరమైనప్పుడు పోలీసు సహాయం తీసుకోవచ్చు కానీ, రాత్రి సమయాలలో మాత్రమే అది సాధ్యపడుతోంది. మహిళలను వేధింపులకు గురిచేసే వారు పలుకుబడి కలవారైతే ఇక సిబ్బంది ఇబ్బందులు చెప్పనలవి కావు.

HDB FINANCIAL SERVICES — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: రాధికా, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవ్‌రంగపుర, అహ్మదాబాద్-380009.
శాఖా కార్యాలయం: #76-8-10/1, ఫ్లాట్ నెం. 4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(13) తో చదువుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

మీరు, కింద పేర్కొన్న రుణగ్రహీత/ తనఖాదారుకి, కంపెనీ మీకు వ్యతిరేకంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు రిజిస్ట్రర్ పోస్ట్ యాక్ట్ ద్వారా మీకు చట్టంలోని 13(2) కింద నోటీసు పంపబడిందని మీకు తెలియజేస్తున్నాము. రుణగ్రహీతల బకాయిలు అందచేయబడలేదు. అందువల్ల మీరు నోటీసు తీసుకుని, ఈ పబ్లికేషన్ తేదీ నుండి 60 రోజులలోపు వడ్డీతోపాటు పేర్కొన్న ఖాతాకు వ్యతిరేకంగా పేర్కొన్న బకాయి రుణ మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరుతున్నారు. లేని పక్షంలో చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) కింద కంపెనీ మీ పై చర్య తీసుకుంటుంది. పేర్కొన్న సెక్యూరిటీని వడ్డీలు మరియు ఖర్చులతో దాని బకాయిలను గ్రహించడం ద్వారా కంపెనీకి అందుబాటులో ఉన్న మరే ఇతర నివారణకు పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు అందించబడిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

క్ర.సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారలు/తనఖాదారుల పేర్లు	లోన్ ఎకౌంటు నెం.	ఎన్‌పిఎ తేది మరియు డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం రూ॥ ప్రకారం
1	**1. శ్రీ దుర్గా సూర్య మెస్,** డో.నం. 19/84, ఇబ్రహీంపట్నం విజయవాడ-521456, ఆంధ్రప్రదేశ్. **ఇక్కడ కూడా :** డో.నం. 19/189, రింగ్ సెంటర్, ఇబ్రహీంపట్నం, విజయవాడ-521456, ఆంధ్రప్రదేశ్. **2. మదుపల్లి సూర్యనారాయణ,** డో.నం. 11-94 ఇబ్రహీంపట్నం విజయవాడ-521456, ఆంధ్రప్రదేశ్. **3. మదుపల్లి కనకదుర్గా,** డో.నం. 11-94, ఇబ్రహీంపట్నం, విజయవాడ-521456, ఆంధ్రప్రదేశ్. **4. మదుపల్లి కనకదుర్గా,** విస్తీర్ణం 217.8 చ.గ.లు. పిఆర్ డో.నం. 11-94, మూల్యాంకనం నం. 1881, పాత ఆర్ నం. 12-71, మూల్యాంకనం నం. 1766, పాత డో.నం. 11-10, మూల్యాంకనం నం. 3436, ఆర్‌ఎస్ నం. 220/1, పాత డో.నం. 11-10, మూల్యాంకనం నం. 220/1, విజయవాడ ఆంధ్రప్రదేశ్-521456. **5. మదుపల్లి సూర్యనారాయణ,** విస్తీర్ణం 217.8 చ.గ.లు. పిఆర్ డో.నం. 11-94, మూల్యాంకనం నం. 1881, పాత ఆర్.నం. 12-71, మూల్యాంకనం నం. 1766, పాత డో.నం. 11-10, మూల్యాంకనం నం. 3436, ఆర్‌ఎస్ నం. 220/1, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521456.	10714025	ఎన్‌పిఎ తేది : 03.03.2024 డిమాండ్ నోటీసు తేది : 17.04.2024	రూ॥70,80,703.03/- 15-04-2024 నాటికి భవిష్యత్ మరియు ఒప్పంద వడ్డీ వాస్తవికత వరకు కలిసి యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చు మరియు చార్జీలు మొదలైనవి.

సెక్యూరిటీల షెడ్యూల్ -1 : కృష్ణాజిల్లా, డిఓ సబ్ రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నం యొక్క ఆర్.ఎస్.నం. 220/1, మూల్యాంకనం నం. 3436, మరీ పాత డో.నం. 11-10, మూల్యాంకనం నం. 1766, పాత డో.నం. 12-71, మూల్యాంకనం నం. 1881, ఆర్‌ఎసి రూఫ్ భవనం ప్రస్తుత డో.నం. 11-94 తో పాటు సైట్ విస్తీర్ణం 217.8 చ.గ.లు. (182.276 చ.మీ.లు.) ఉన్న **హద్దులు : ఉత్తరం :** మమిళ్ల ఆంజనేయులు ఆస్తి, **దక్షిణం :** కె.నరసింహారావు ఆస్తి, **తూర్పు :** బజారు, **పడమర :** ధరణికొండ లలిత్ కుమారి ఆస్తి.

తేది: 23.04.2024, ప్రదేశం: విజయవాడ — **సం/-అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Bank | **శాఖ కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10 మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068

ఏదైతే

దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	గణేష్ అక్కా శ్రీనివాస్ కోరాడ మరియు పూర్ణ కోరాడ/ ఆర్ఎస్.నం.105/2 105/2బి డో.నం.6-204 ఫ్లాట్ నం.జి 11 గ్రౌండ్ ఫ్లోర్ ఎస్ఎల్‌వి నూర్య తిరువతి రాజు ఆర్కెడ్ చిన్నమీరం భీమవరం వశ్చిమ గోదావరి-534204/ 070405002384	పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం గ్రామం ఎస్.నం.105/28 ద్వారా కవర్‌చేయబడిన సైట్ అవిభక్త మరియు పేర్కొనబడని వాటా పరిధిలో 54 చ.గ.లు. లేదా 45.15 చ.మీ.లు. బయట 3859 చ.గ.లు. తో కలిపి ఎస్.ఎల్.వి.సూర్య తిరుపతిరాజు ఆర్కెడ్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం.జి-11 కొలిచే బాల్కానీలు) 1820 చ.అ.లు. కామన్ ఏరియాలతో సహా మరియు సైట్ సరిహద్దులు : తూర్పు : రహదారి విస్తరింపు కొరకు ఇచ్చిన సైట్, దక్షిణం : పెంమత్స వెంకట రామరాజు మరియు ఇతరుల సైట్, పడమర: గొట్టుముక్కుల సూర్యనారాయణ రాజు సైట్, ఉత్తరం : సగి రామరాజు సైట్. ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : డక్ట్, మెట్లకేస్ మరియు కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : డక్ట్ మరియు కారిడార్, ఉత్తరం : కారిడార్. భౌతిక స్వాధీనత 18 ఏప్రిల్, 2024	July 21, 2023 Rs. 81,59,868.00/-	పశ్చిమ గోదావరి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది: 24 ఏప్రిల్, 2024
ప్రదేశం: విజయవాడ

ఆధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — తాడిగడప బ్రాంచి - 11931

పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా - 521137

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : 1) శ్రీమతి తల్లపనేని హిమమత, భర్త : జయంత్ బోడేపూడి, ఫ్లాట్ నెం. బి2, నిర్మల అపార్ట్‌మెంట్స్, 1వ క్రాస్ రోడ్డు, కరెన్సీ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్. **2) శ్రీ జయంత్ బోడేపూడి,** తండ్రి : బి. వెంకటరావు, ఫ్లాట్ నెం. బి2, నిర్మల అపార్ట్‌మెంట్స్, 1వ క్రాస్ రోడ్డు, కరెన్సీ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్. క్రా

నేచర్ ఆఫ్ లిమిట్	రుణ మంజూరు (లక్షల్లో)	ది. 13-04-2024 నాటికి బకాయి మొత్తము (రూ.)
Housing loan: 119330100111473	38.30 Lakhs	Rs. 42,91,720.19/-
Four wheeler loan: 119330100119633	9.00 Lakhs	Rs. 4,05,648.91/-

ప్రాధమిక హామీ : ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, విజయవాడ, పెనమలూరు మండలం, పోరంకి గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 409, దగ్గరి డి.నెం. 3-104 వద్ద అవిభక్త వాటా 49 చ।గ।ల స్థలంతో పాటు గణేశ రెసిడెన్సీ నందు ప్లింత్ ఏరియా 908 చ।అ।లు, కామన్ ఏరియా 227 చ।అ।లు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 140 చ।అ।లు పార్కింగ్ ఏరియాతో 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 501కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము

అమ్మా / అయ్యా,

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు – మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి – నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **హోమ్ లోన్ మరియు ఫోర్ వీలర్ లోన్స్ [క్రింద మా తాడిగడప బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమై నందున మీ **ఖాతాను ది. 13-04-2024 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది 13-04-2024 నుండి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులు ప్రయోగించ వలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము /డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

3) **SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.**

తేది : 15-04-2024 — **సం/- అధరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ సంస్థ)

ఇబ్రహీంపట్నం బ్రాంచ్ (10274), ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా - 521456

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 54/2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇబ్రహీంపట్నం శాఖ,** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **తేది.01-02-2024** న డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి **రూ.8,12,952.56 పై॥ (ఎనిమిది లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల యాభై రెండు రూపాయలు మరియు యాభై ఆరు పైసలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు, సహ దరఖాస్తుదారు మరియు హామీదారు : (1) M/s శ్రీ సాంబశివ రైస్ మిల్, ప్రో:ఆలూరు కృష్ణసాయి,** తండ్రి ఆలూరు సీతారామయ్య, హౌస్ నెం. 1-20, వీరపనేనిగూడెం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. **(2) శ్రీ ఆలూరు కృష్ణసాయి,** తండ్రి సీతారామయ్య, హౌస్ నెం. 3-61, కనసనపల్లి గ్రామం, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-521212. **(3) శ్రీమతి గంటా అనిత (హామీదారు),** భర్త కృష్ణసాయి, హౌస్ నెం. 3-61, కనసనపల్లి గ్రామం, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా. **(4) శ్రీ గంటా రవీంద్ర (హామీదారు)** తండ్రి పూర్ణచంద్రరావు అలియాస్ పున్నయ్య, డోర్.నెం. 5-88, రాయనపాడు గ్రామం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521241 సదరు మొత్తాన్ని చెల్లించుటలో ఋణగ్రహీతల మరియు తనఖాదారు విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని దిగువ సంతకందారు తేది. 19-04-2024 న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన యెడల అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** వారికి బకాయి **రూ.8,12,952.56** పై మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలకు బద్దులై ఉంటారని ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఋణగ్రహీతలు సెక్యూర్డ ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఏ : ఆస్తి-1: రాయనపాడు గ్రామం, రాయనపాడు పంచాయతీ, విజయవాడ రూరల్ మండలం,కృష్ణాజిల్లా, ఆర్ఎస్‌నెం. 18/3, 5లో మొత్తం 305.8 చ।గ।లు లేదా 255.68 చ।మీ।ల ఇంటి స్థలం. శ్రీ గంట రవీంద్ర వైడ్ పార్టిషన్ డీడ్ నెం. 4251/2015 కి చెందిన ఆస్తి దీని ద్వారా పరిమితం చేయబడింది.

ఐటమ్ నెం. 1:- 287.5 చ।గ।లు లేదా 240.38 చ।మీ।. **తూర్పు :** దిగువ పేర్కొన్న 2వ అంశం, **దక్షిణం :** గంటా శివరామ్ ప్రసాద్ ఆస్తి, **పశ్చిమం :** ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** తాటినేని రాఘవయ్య ఆస్తి. **ఐటమ్ నెం. 2:-** 18.3 చ।గ।లు లేదా 36.6 చ।మీ।. ఉమ్మడి మార్గం. **తూర్పు :** మార్గంలో భాగం, గంటా పిచ్చయ్య ఆస్తి, **దక్షిణం :** 1వ అంశం, **పశ్చిమం :** పైన చెప్పిన 1వ అంశం, **ఉత్తరం :** తాటినేని రాఘవయ్య ఆస్తి, **ఆస్తి-2:** ఆర్.ఎస్.నెం:82/2, ఎల్.పి.6/81, రాయనపాడు గ్రామం, రాయనపాడు పంచాయతీ, ఫ్లాట్ నెం. 54లో మొత్తం 286 చ।గ।లు లేదా 239.12 చ।మీ।ల ఇంటి స్థలం, విజయవాడ రూరల్ మండలం కృష్ణాజిల్లా. శ్రీమతి గంట అనిత వైడ్ సేల్ డీడ్ నెం. 2977/2004 కి చెందిన ఆస్తి: **తూర్పు :** ప్లాట్ నెం. 57-44.0 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 53-58.6 అ॥, **పశ్చిమం:** 33 అ॥ల రోడ్డు, 44.0 అ॥లు, **ఉత్తరం :** ప్లాట్ నెం. 55 - 58.6 అ॥లు.

తేది : 19-04-2024 — **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : ఇబ్రహీంపట్నం — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

దేశం కోసం మా అమ్మ తాళినే త్యాగం చేసింది

ప్రధాని మోడీ వ్యాఖ్యలపై దీటుగా స్పందించిన ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ : దేశం కోసం మా అమ్మ మంగళ సూత్రాన్నే త్యాగం చేసిందంటూ ప్రధాని మోడీ వ్యాఖ్యలను ప్రియాంక గాంధీ ఘాటుగా స్పందించారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగిన బహిరంగ సభలో ప్రియాంక మాట్లాడుతూ.. "గత రెండు రోజులుగా కాంగ్రెస్ వాళ్లు మీ మంగళసూత్రం, బంగారం లాక్కోవాలనుకుంటున్నారని బిజెపి నేతలు ప్రచారం చేస్తున్నారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ల అయ్యింది, 55 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది, అప్పుడు ఎవరైనా బంగారం లాక్కున్నారా? మీ మంగళ సూత్రాన్ని గుంజుకున్నారా? దేశంలో యుద్ధం జరిగినప్పుడు, ఇందిరా గాంధీ తన బంగారాన్ని దేశానికి అందించారు. ఈ దేశం కోసం నా తల్లి మంగళసూత్రాన్ని (రాజీవ్ గాంధీని) త్యాగం చేశారు." అని అన్నారు.

"మంగళసూత్రం' ప్రాముఖ్యతను మోడీజీ అర్థం చేసుకుని ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడేవారు కాదు.. నోట్ల రద్దు జరిగినప్పుడు మహిళల పొదుపు సొమ్మును ఎత్తుకెళ్లారు.. రైతుల నిరసనలో 600 మంది రైతుల ప్రాణాలు బలిగొన్నారు. ఆ రైతుల ఇల్లాలి 'మంగళసూత్రం' గురించి ఆలోచించాడా? మణిపూర్‌లో మహిళను వివస్త్రగా ఊరేగించినప్పుడు, ఆమె 'మంగళసూత్రం' గురించి ఆయన ఆలోచించాడా? ఈరోజు మహిళలను భయపెట్టడానికి అలాంటి మాటలు మాట్లాడుతున్నాడు. వారు భయపడి ఓటు వేస్తారని భావిస్తున్నాడు" అని అన్నారు. సత్య మార్గంలో నడవడం, ఇతరులకు సేవ చేయాలనే స్ఫూర్తితో దేశానికి సేవ చేయడం హిందూ సంప్రదాయంతోపాటు రాజకీయ సంప్రదాయమని ప్రియాంక అన్నారు. పార్టీలకు అతీతంగా గత ప్రధానమంత్రులందరూ దేశ ప్రజల కోసం అంకితభావంతో పనిచేశారు. అయితే నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వంలో అబద్దాలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ప్రభుత్వాలను పడగొట్టడానికి ప్రజాస్వామ్య విలువలన్నింటినీ తుంగలో తొక్కిన బిజెపిని ఖండించే సాహసం ఎవరూ చేయడం లేదు అని తెలిపారు.

నైతికతను వదులుకుని నాటకాలు..

దేశంలోనే అతిపెద్ద నాయకుడు నైతికతను వదులుకున్నారని, ప్రజల ముందు నాటకాలు ఆడుతున్నారని, సత్య మార్గాన్ని అనుసరించ